
నిత్య జీవితంలో తులసి

ఉపయోగములు



నిత్య జీవితంలో తులసి ఉపయోగములు

పండిత శ్రీరామశర్మ ఆచార్య

ప్రచురణ:
గాయత్రీ శక్తిపీఠం, నారాకోడూరు
గుంటూరు జిల్లా - 522 212
ఫోన్: 0863-534440

నిత్య జీవితంలో తులసి ఉపయోగములు

ప్రపంచములో నాగరికత ప్రారంభమైనప్పుడు మానవుడు రోగములు ఔషదులు అను విషయములతో పరిచితుడయ్యేను. మనకు ఏవిధమైన శారీరక బాధకల్గినను దాని నివారణకు మందు గుర్తుకు వచ్చును. ఆధునిక వైద్యవిధానములోని బిళ్ళలు, రసాయనములు, ఇంజక్షనులు, గొట్టపుమందులు మొదలగునవి పూర్వాకాలమునలేవు. ఆకాలమున సామాన్య వనస్పతులువేఱులు, మూలికలను స్వాభావికముగా మందుగానువయోగించెడివారు. వాటివలన రోగము పూర్తిగా నిర్మూలింపబడెడిది. తులసి కూడా యెషదులలోనొకటి.

ఋషీశ్వరులు తులసిని ఎల్లప్పుడు వాడుచుండుటచే వందలకొది చిన్న, పెద్దరోగములు నివారించబడుటయే గాక దాని ద్వారా వరిసరవాతావరణము గూడా శుద్ధము, ఆరోగ్య ప్రదమగునని అనుభవము ద్వారా గ్రహించిరి. మరియు వివిధ రూపముల దానిని ప్రచారము చేయసాగిరి. ప్రతి ఇంటను ఒక తులసి మొక్కను నాటి దానిని సంరక్షించుట, మతవరముగా ముఖ్య కర్తవ్యముగా ఉపదేశించిరి. ముఖ్యమైన పుణ్యస్థలములందు. తులసి వనమును పెంచుటవల్ల దాని ప్రభావము పరిసర దూరప్రాంతములపై బడునని బోధించిరి.

రాను రాను తులసి మొక్క ఆరోగ్యప్రదమైన సాత్వికమైన గుణ ప్రభావముచే దానిని భక్తిబావముతో చూచునట్టి జనాధరణ కల్గిన దాయెను. ఈవిధముగా తులసి యొక్క ఉపయోగముమరింత వృద్ధి పొందసాగెను. ఏవస్తువైనను శ్రద్ధతోను, విశ్వాసముతోను ఉపయోగించినచో దానిని ప్రభావము శీఘ్రముగాను, అధికముగాను గోచరించుచుండును. మన వైద్య గ్రంథములలో చికిత్స కొరకు వనమూలికలు సేకరించునపుడు ప్రత్యేక విధులు, నక్షత్రములలో వాటిని సేకరించబడినది. ఈవిధముగా మానసిక భావన ద్వారా

సేకరింపబడిన మూలికలు నిర్లక్ష్యముగా గ్రహించబడిన ఔషధులు కంటే అత్యంత ప్రభావము కలవియగునను ఉద్దేశ్యమే ముఖ్య కారణము.

కొందరి అనుభవజ్ఞుల కథనము ప్రకారము తులసి శారీరకరుగ్మతలకే కాక మానసిక లేక అంతరిక భావములు, విచారములపై గూడా తన ప్రభావము చూపునని తెలియుచున్నది. మన మత గ్రంథములననుసరించి వస్తువు నాణ్యత యొక్క ప్రత్యక్ష గుణములచేతను గాక దాని సూక్ష్మమరియు కారణ ప్రభావమును కూడా దృష్టిలో నుంచుకొని నిర్ణయించబడినది. తులసి వల్ల జ్వరము, దగ్గు, పడిసెము మొదలైన రోగములు నివారింపబడుటయే గాక మనస్సులో పవిత్రత, శుద్ధత, భక్తి భావములు వృద్ధిపొందును. ఈనిజము గ్రహింపచేయుటకై శాస్త్రములలో ఈవిధముగా చెప్పబడినది.

త్రికాలవినతా ప్రయాశ తులసీ
విశిష్యతే కాయశుద్ధి శ్చాంద్రాయణ శతం వినా
తులసీ గంధమాదాయ యత్రగచ్ఛతి మారుతః
దిశోదశశ్చ పూతాస్తుర్భూత గ్రామాశ్చతుర్విధః!!

భావం: త్రికాలములందు తులసిని సేవించినచో అనేక చాంద్రాయణ వ్రతములకంటే మిన్నగా శరీరశుద్ధియగును. తులసి యొక్క సువాసన వ్యాపించునంత వరకు వాతావరణము, అందునివసించు ప్రాణికోటి పవిత్రులు, నిర్వికారులుకాగలరు.

తులసి యొక్క అపారమహిమ

తులసి యొక్క మహిమ, గుణగరిమ కేవలము కల్పనేకాదు. భారతీయుల వందల సంవత్సరములనుండి అనుభవముచే ప్రత్యేకదేవాలయము, తీర్థస్థానములు సద్భృతాములలో తులసికి ప్రత్యేక స్థానమీయబడెను.

ప్రస్తుతము ఆధునిక విచార శీలురైన దేశీయుల కూడా తులసి మొక్క విశేషములనంగీకరించుచున్నారు. వారు వాతావరణ శుద్ధి కొరకు సాత్వికభావనల వృద్ధికి తులసి మొక్కలను కుండీలలో నుంచి తమ

తమ భవనములముందర అలంకరించుచున్నారు.

అందుచే మనము తులసిని ఏ భావముతో సేవింతుమో మనకు దాని వల్ల కలుగు శారీరక మానసిక, ఆధ్యాత్మిక లాభములు హెచ్చు తగ్గులుగా పొందుదుము. తులసి వలన కలుగు లాభములను దృష్టిలో నుంచుకొని అనేక కథలను రంచించుటయేగాక షోడశోపచార పూజా విధానమును ఏర్పరచిరి. ఈ విషయమును పామర జనములో అంధవిశ్వాసము(గుడ్డినమ్మకము)ను ప్రోత్సహించినాను. తులసి సాలగ్రమము కొరకు వివాహ సమయమున అనేక రూపాయలను ఖర్చుచేయుచున్నను, ప్రతి ప్రదేశముందును తులసిని నాటు విధానము ప్రచారములో జొప్పించెను. తులసి యందు అనేక దేవతలు నివాసము చేయుదురని పౌరాణికులు చెప్పుచుందురు.

తులన స్యాంసకలదేవా : వసంతి సతతం యతః
అతస్తామచయేల్లోకాః సర్వాన్దేవాన్

తా॥ తులసి మొక్కయున్నచోట త్రిమూర్తులు మొదలగు దేవతలు నివసింతురు. పుష్యరాద్యాని తీర్థాని గంగాద్యాస్తరి తస్తథా
వాసుదేవాదయోస్తిష్ఠన్తి తులసీ దళే!!
తులసి దళములందు పుష్యరాది తీర్థము, గంగా మొదలగునదులు వాసుదేవాది దేవతలు నివసింతురు.
రోపనాత్, పాలనాత్, సేకాత్, దర్శనాత్, స్పర్శనాన్నృణామ్
తులసీదహ్యాత్ పాప వాఙ్మనః కాయసంచితమే
తులసిని నాటుట, పోషించుట, నీరుపోయుట, దర్శించుట, తాకుటచే మానవుని వాక్కు, మనసు, శరీరముల సకల పాపముల సంచయముతొలగును.

సర్వోషదిరసేనవపురాహ అమృతమంథనే
సర్వపత్వోపకారాయ విష్ణునా తులసీకృతాః

ప్రాచీన కాలమున అమృతమథన సమయమున సమస్త ఔషధులు, భస్మములకు మందుగా విష్ణువు సమస్త ప్రాణులు ఉపయోగార్థము

తులసిని సృజించెను.

తులసి యొక్క రోగనాశన శక్తి

ప్రాచీన గ్రంథకర్తలు తులసి మహిమను సర్వమానవుల హృదయములలోను హత్తుకొనునట్లు ప్రశంసించి దాని వల్ల కలుగు బహువిధలాభములను ఉగ్గడించిరి. తులసి శారీరక రోగనాశకారియగుట ప్రత్యక్ష్యమేయైనను కఫము, జలుబు, జ్వరము మొదలగు వాటిని తొలగించుటలో కూడా ప్రాశస్త్యము కలదు. ప్రాచీన భారతీయ చికిత్స విధానములో అతి ప్రాచ్యము, మాన్యములైన చరక సంహితలో తులసి మొక్క గుణములు ఇట్లు వర్ణించబడినది.

హిక్కాజ విషశ్వాస పార్శ్వశూల వినాశినః
పిత్త కృతత్కఫవాతఘ్ను సురసః పూర్తి గ్రంథహా!!

తులసి(సురస) దగ్గు, విష వికారము, ఎక్కిళ్ళు, ప్రక్క ఎముకల నొప్పిని పోగొట్టును. దీనివలన పైత్యాధాకము, ధూషితకఫలాలు, వాయువు నశింపచేయును. దుర్గంధములను కూడా పోగొట్టును. భావప్రకాశమను వైద్య గ్రంథములో

తులసీ కటుకాతిక్తా హృదయోష్ణా దాహితపిత్తక్రాత్
దీపనా కష్టకృచ్ఛ్ర ప్రాసార్శ్వ రుకకఫవాతజిత!!

తులసి కటు, తిక్త హృదయములకు లాభసాటి చర్మరోగములలో సత్ఫలితమునిచ్చునది. జీర్ణ శక్తిని కలిగించునది. మూలశంకను పోగొట్టునది. అని వర్ణించబడెను. అయుర్వేద శాస్త్రజ్ఞులు అన్ని ఔషధులు, వనమూలికల గుణములు తెలుపునట్టి నిఘంటువును రచించి అందుతులసి మొక్క గుణములు తెలుపునట్టి అందు తులసి మొక్క గుణములు విస్తరించి వ్రాసిరి దన్వంతరి నిఘంటువునందు.

తులసీ లఘురుష్ణాచ్యరూక్షకపవినాశిని
క్రిమిదోషం నిహంత్యైషారుచి కృద్వహ్నిదోషనీ!!

తులసి కొద్దిపాటి వేడిని, రూక్షకఫదోషము, క్రిమిదోషహారి వేడిని పుట్టించునదియును. రాజవల్లభ నిఘంటువునందు.

తులసి పిత్తకృద్వాదా క్రిమి దుర్గంధ్యనాశినీ
పశ్విశులాపూరిత శ్వాసకా సహిక్కావికారజిత!!

తులసి పైత్యసంబంధమైన, వాత ,క్రిమి, దుర్గంధములను పోగొట్టును. ప్రక్కయెముకలనొప్పి, దగ్గు, శ్వాస, ఎక్కిళ్ళను నివారించునది కైయదేవ నిఘంటువు నందు.

తులసీ తురవాతిక్తాతీక్ష్ణోష్ణా కటుపాకినీ
రుక్షా, హృద్యాలఘః కటుచేదాపితాగ్ని వర్థనీ!!
జయేదవాత కఫశ్వాసకారుహిద్మావమి కృమనీన
దౌరగంధ్య పార్వరుక కుష్ఠ విషకృచ్ఛన్ స్రాదృగ్గంధః

తులసి తీస్ణకటు, కఫదగ్గు, ఎక్కిళ్ళు, క్రిమి దుర్గంధము, పార్శశూల, మేష్టు, కంటి జబ్బులు, వాంతులు మొదలగువాటిని పోగొట్టును.

తులసి ప్రకృతికనుకూలమైన ఔషధి

గ్రంథములలో తులసి తీక్షణమైనదిగా పేర్కొన్నప్పటికి దాని తీక్షణత ప్రత్యేకమైన క్రిమినాశనములకే పరిమితము. ఆధునిక కాలములో కీటకనాశకము, దుర్గంధమును పోగొట్టుమందులు ఎక్కువ మోతాదులలో వాడుటవల్ల కలుగుహాని తులసిలేదు. అది గృహోపయోగమైన వనస్పతి యగుటవల్ల ఎట్టి ప్రమాదము లేదు. ఈ విషయములో ఇతర ఔషధములకంటే తులసి మిన్నయే. దీనిని బాగవత్ప్రసాదము చరణామృతము పంచామృతము మాదిరిగా భావించి సేవించవచ్చును. ఇతర ఔషధములు వివిధ రసాయనిక పదార్థములకలయికచే అవి తమస్వాభావిక గుణములు కోల్పోవు ప్రమాదమున్నది. కాని తులసి మన ఆహారములోనొక అంగమైనది. పైగా ఇది క్రొత్తగాను, ప్రాకృతిక రూపములో దొరకును. అందుచే దీనివలన శరీరములో ఎట్టి దూషిత పదార్థముచేరుటకు వీలులేదు. శొంఠి మిరియము, లవంగము, ఏలకులు, నిమ్మతొక్కలు మొదలగు వస్తువులు నిత్యవ్యవహారములోనివే.

అందుచే తులసి మందుగా వాడినను ఎట్టి హానికలుగదు. అంతేకాక

శరీరములోని ఎటువంటి దూషితపదార్థము చేరదు. తులసి శరీరత యంత్ర నడకకు దోహదము చేయును. రోగమును పోగొట్టుటలో సహాకరించును. వైద్యులు ఉపయోగించు ఇంజక్షన్లలో విషపదార్థముండును. భస్మముల వలన కలుగు దుష్పరిణామములుగాని తులసి వల్ల కలుగనేరవు. పదిపన్నెండు తులసి ఆకులను నమలినను ఎట్టి హాని చేయని సౌమ్యవనస్పతి.

తులసిలోని జాతులు

తులసిలో రెండు రకములుగలవు. ఒకటి గౌరి, లేక రామ అనియు, రెండవది శ్యామ అనియును కలవు. గౌరి తులసి లేత ఆకుపచ్చగాను శ్యామముదురు ఆకుపచ్చగాను ఉండును. కఫనాశనముకు శ్యామ తులసియే శ్రేష్టము ఏలననగా ఆయాకులలో రసము, గంధము(వాసన) తీవ్రముగా నుండును.

వనతులసి లేక కఠేరక అను మరొక జాతికలదు. పెరటిలో తులసికంటే వాసన తక్కువగానుండుటచే విషమును పోగొట్టుటకు శ్రేష్టమైనది. రక్తదోషములు, నేత్రరోగములు, కుష్టు, ప్రసవవేదనలో ఎక్కువగా ఉపకరించును.

మరువక మను వేరొక జాతి కలదు. 'రాజమార్తండ' యను గ్రంధమునందు కత్తి దెబ్బలను మాన్పుటలో ఎక్కువసహాకరించును. విషజంతువులు కరచినచో తులసి రసమును పూసినచో నయమగును.

నాల్గవది 'బబరీ' లేక 'బుబయీతులసి' యొక్క లేతరొమ్మయందు తీక్షణత ఎక్కువ కనుక దీని గింజలు యూనానీ వైద్యులు తుఖ్మరేహ అందురు. ఇందు మంత్రముగ్ధులను చేయు ఉపయోగము కలదు. ఇది వీర్యవృద్ధిని కలిగించును. అనేక ప్రదేశములలో గల తులసి మొక్కలలో గాఢమైన సువాసన యుండును. అది క్రిమినాశకారి.

జ్వరనివారణ

భారత దేశములో మలేరియా జ్వరము విస్తరించుచున్నది. వర్షాకాలము తర్వాత దోమకాటుచే ఈ జ్వరము వచ్చును. తులసి

మొక్కలు దోమలను పారద్రోలును. తులసి ఆకులను మిరియపు గింజలను కలిపి నూరి ఆముద్దను సేవించుట లాభము. సరళమైన నివారణోపాయము డాక్టర్లు ఇచ్చు క్వైనైన్ మందు వాడినప్పుడు అందలి వేడిచేయు పదార్థము ఉండుటవల్ల జ్వరమునయమైనను అనేక ఉపద్రవములు సంభవించును. అందుచే ఖుస్కి, వేడి చేయుట, తల తిరుగుట, చెవులలో హోరు మొదలగునవి సేవించుట అవస్యకము కాని సామాన్యులకు దొరుకుట దుర్లభము.

జ్వరచికిత్సలు

1. పడిశెము వలన జ్వరము వచ్చినపుడు తులసి ఆకులను నములవలెను.
2. మలేరియాకు 1 చటాకు తులసి ఆకులు 1/2 చటాకు మిరియాలు మెత్తగా నూరి మాత్రలుగా చేసి 3 గంటలు కొకసారి రెండు మాత్రలు చొప్పున నీటితో సేవించవలెను.
3. తులసి ఆకులు 11 మిరియాలు వాము 2 మాషలు, శొంఠి 2 మాషలు నూరి నీళ్ళతో కలిపి శుభ్రమైన మట్టిపాత్రను గాని పోసికాచి వేడి చేసి ఆ మిశ్రమమును అందులో పోసి దాని ఆవిరిని రోగిశరీరమును తగులునీయవలెను. ఆ మిశ్రమము ఉడుకుచుండగా అందు సైధవ లవణమును కలిపి త్రాగవచ్చును. దీని వలన అన్నిరకముల జ్వరములు నయమగును.
4. మందజ్వరములకు పుదీన, తులసీ ఆకులు రసం ఒక్కొక్క తులము 3 మాషలు పటిక బెల్లము కలిపి సేవించవలెను.
5. శీత జ్వరములకు తులసి ఆకులు, పుదీనా, అల్లం అరతులం చొ॥న కషాయము త్రాగవలెను.
6. విష జ్వరములకు తులసి ఆకులు నల్లములగ ఆకులను నూరి ఆచూర్ణమును గోరువెచ్చని నీటితో సేవించవలెను.
7. మంద జ్వరములకు అరతులం తులసి ఆకులు, నల్లదాఖ పది గింజలు, మిరియాలు 1మాష, పుదీనా 1మాష వీటిని మెత్తగా నూరి

వడకట్టి పటిక బెల్లం కలిపి సేవించవలెను.

8. 1తులం తులసి ఆకుల రసమును సేవించిన విష పురాణ జ్వరములు నయమగును.
9. 1 తులం తులసి ఆకులు 1 తులం మిరియాలు, కాకరాకులు 1 తులం కూటకీ 4 తులములు నూరి బటాణీ గింజంత మాత్రలు కట్టి ఎండబెట్టి మాత్రలను జ్వరమునుకు ముందు, సాయంకాలము రెండేసి మాత్రలు సేవించిన పడిశముతో వచ్చు జ్వరము నయమగును. ఆరోగ్యవంతులు కూడా మలేరియా కాలములో ఒక మాత్రచొప్పున ఉదయము సేవించిన మలేరియా రాదు. ఈ మాత్రలు రెండు నెలల వరకు మాత్రమే పనిచేయును.
10. తులసి ఆకులు, సునాముఖి ఆకు నీళ్ళతో నూరి వడగట్టి త్రాగిన సకల జ్వరములు నయమగును.
11. కఫజ్వరములలోతులసి ఆకులు, నాగరమేంధా, శొంఠి సమముగా నూరి కషాయం కాచి సేవించవలెను.
12. రెండు పిప్పళ్ళు నూరి, తులసి ఆకు రసం తేనే కలిపి సేవించిన ఎల్లప్పుడు ఉండే జ్వరము నయమగును.
13. తులసి ఆకులు వేపచెక్క రసం సమానముగా తీసికొని కొన్ని మిరియాలుతో వేడి నీటితో సేవించిన కోతలసమయములో వచ్చు జ్వరమునయమగును.
14. సామాన్య పడిశమునకు తులసి ఆకులు కషాయములో పాలు, పటిక బెల్లం వేసి త్రాగిన నయమగును. బజారులో అమ్మబడు టీ కంటే ఈ కషాయము చాలా శ్రేష్టము.

దగ్గుపడిశము

చరక సంహితయందు దగ్గునకు పట్టుతేనెతో తులసి రసము కలిపి సేవించిన ఎక్కువ లాభదాయకమని చెప్పబడినది. (చికిత్స స్థాన్ అ. 58-78) ఉబ్బసము నయము చేయుటలో తులసి శ్రేష్టమనిచరకము చెప్పబడినది.

1. సాధారణ దగ్గుకు తులసి ఆకులరసం, అడూసా రసము సమముగా సేవించవలెను.
2. కోరింత దగ్గుతో లేత తులసి కొమ్మలేక ఆకులు అల్లంతో నూరి తేనెతో సేవించిన నయమగును.
3. తులసి గింజలు శొంఠి కేశరి వేరు సమబాగములుగా నూరి జల్లించి అందు కొద్దిపాటి చూర్ణమును(1/2మాషా) తేనెతో కలిపి సేవించిన దగ్గునయమగును.
4. లేత తులసి ఆకులు బచ్ పిప్పళ్ళు 1/2 తులం చొ॥న మిస్రీ (పటికబెల్లం) 2 తులములు ఒక సేరునీళ్ళలో మరిగించి సగము అగువరకు మిగిలిన తర్వాత వడకట్టి ఒక్కొక్క చటాకు చొప్పున పలుసార్లు సేవించిన కోరింత దగ్గు నయమగును.
5. చిన్నపిల్లల దగ్గుకు తులసి ఆకులు 2 గింజల ఎత్తు కాంకడాసింధి మరియు అతీస్ 2 గురిగింజలు ఎత్తు తేనెలో కలిపి తల్లిపాలతో ఇచ్చిన తగ్గును.
6. తులసి ఆకుల రసము ములహరి సత్ కలిపి తాగినచో కూడాదగ్గు నయమగును.
7. తులసి, కసేది ఆకులు రసము కలిపి త్రాగినచో కూడా దగ్గుతగ్గును.
8. పొడి దగ్గుతో గొంతుక ఆర్చుకొనిపోయినప్పుడు తులసి ఆకులు, వట్టివేళ్ళు(ఖస్ఖస్) ములహరి నూరి సమభాగములు చేసి పటికి బెల్లమును కలిపి గోరువెచ్చని నీటితో సేవించవలెను.
9. 1/2 తులం తులసి ఆకులు గోధుమ పొట్టు ఒక తులం ములహరి 1/2 తులం పావుశేరు నీళ్ళలో మరగించి సగము అగువరకు కాచివడకట్టి పటికబెల్లం చూర్ణంతో సేవించిన దగ్గువెంటనే నయమగును.
10. 5,6 లవంగములు నూరి తులసి ఆకులతో సేవించిన అన్ని రకముల దగ్గునయమగును.
11. తులసి ఆకులు, పసుపు, మిరియములతో తగురీతిలో తయారైన

కషాయము సేవించిన జలుబు నయమగును.

కన్ను, ముక్కు, చెవి రోగములు

ఇంద్రియములలో ఈ మూడును ప్రధానమైనవి. వీటిరోగ నివారణకు తీవ్రమైన ఓ మందులు వాడుటమంచిదికాదు. తులసి వంటి సౌమ్యఅవదలేని వాడుకచే ఈ అవయువముల రోగములు నయమగును.

గోరవే, శిరసే, శూలే, సీనసే, అర్ధబేధకే
క్రిమీ వ్యాధావపస్మారే ఘ్రూవోనాశే ప్రవేహికే!!

భావం:- తులసిని వాడుట వలన తలలో నుండు దోషములను పోగొట్టి తలబరువు తలనొప్పి, పీనస, పార్శ్వనొప్పి, కృమి, మృగ, వాసన శక్తినశించుట మొదలగునవి నయమగును.

1. తులసిగింజలు 2 మాశ్ రసీత్ 2 మాశో, ఆమా పసుపు 2 మాశ్ నల్లమందు 2 గురివింద గిజలు ఎత్తు రీతిలో గుబాల్ పప్పులో కలిపి నూరవలెను, దీనిని కండ్లకు చుట్టును పూసినచో పోటు ఎరుపు తగ్గును.
2. తులసి ఆకులరసం కంటిలో పోసినచో కండ్ల బాధలు నయమగును. తులసి రసములో కొద్దిగా మంచితేనె కలిపి సీసాలో నుంచుకొని చుక్కలమందువలె వాడవచ్చును.
3. కండ్లలో పోటు దురద ఉన్నచో తులసి ఆకులు కషాయము కొద్దిగా పిటకరీ అరగదీసి దానిని గోరు వెచ్చగా నున్నప్పుడు దూదిని అందులో తడిపి కనురెప్పల పై అద్దవలెను. 5 నిమిషములలో రెండు పర్యాయములు అట్లు చేసినచో కండ్లు శుభ్రపడును.
4. చెవి పోటుకు, శ్రవణ శక్తి సరిగాలేనపుడు తులసి ఆకు రసమును గోరువెచ్చగా వేడిచేసి 2,3 చుక్కలు చెవిలోపోసిన విశ్రాంతి నిచ్చును. చెవిలో చీము, రసికారుచుండి వాసనవచ్చుచున్నచో ప్రతి రోజు పైరసము వేయుచుండవలెను.
5. తులసి ఆకులు, ఆవాలు నూనె సన్న మంటపై వెచ్చచేసి, ఆకులు

ఉడికిన తరువాత వడకట్టి రెండు మూడు చుక్కలు చెవిలో పోసిన పోటు తగ్గును.

6. ముక్కులో దురద, పోటు ఉండి పుండుపడుటగాని దెబ్బతగులుట జరిగినచో తులసి ఆకులను బాగా నూరి వాసన చూచినచో తగ్గును.
7. ముక్కులో పీనసరోగము వచ్చి పురుగులు పట్టి వాసన యున్నచో తులసి ఆకుల రసంలో కర్పూరం వేసి వాసన చూచిన తగ్గును.

వీర్యవృద్ధి, మూత్రరోగములు

తులసి గింజలు జిగురుగాను పూయుటకు వీలుగానుండు మూత్రనాళములోని వికారములకు ఉపయోగపడును. తులసి వేరుకు వీర్యస్థంభన శక్తి కలదు. ఈ గింజలు త్వరగా 'టూఆచ్' విడచును, మరల వెంటనే ద్రవరూపముగా మారును. కనుక వీటిని బెల్లము కలిపి తినుటగాని నీటిలో రంగరించి త్రాగుదురు. అట్లే తులసి ఆకులు వీర్యదోషములు పోగొట్టును.

1. తులసి వేరును సన్నగానూరి తాంబూలములో కవిరివలె వేసుకొని తినినచో వీర్య పుష్టి, స్థంబన కలుగును.
2. తులసి గింజలుగాని, వేరు యొక్క చూర్ణమును పాతబెల్లముతో కలిపి 3 మాసలు ప్రతిరోజు పాలతో సేవించినచో పురుషత్వము వృద్ధిచెందును.
3. తులసి గింజలు 3 తులముల మూసలి 4 తులములు, మిస్రీ 4 తులములు నూరి కలుపవలెను. దీనిని ప్రతిరోజు అవుపాలతో 3 మాశలు సేవించిన వీర్యసంబంధమైన దుర్బలత పోవును.
4. సుజాక రోగమునకు తులసి గింజలు, ఏలుకుల గింజలు, కలమీసోరా సమభాగములుగా కలిపి నూరవలెను ఈచూర్ణమును 2,3 గురువింద గింజలు ఎత్తు తిని రెట్టింపు నీళ్ళు కలిపి పాలలో త్రాగగలిగినంత వరకు త్రాగిన గుణమిచ్చును. ఇందు పంచదార మొదలైనవి కలుపరాదు.
5. ఉపదంశ రోగములకు తులసి గింజలను నీటిలో నూరి ముద్దగా

చేసి అందువేపరసము రెట్టింపు పోసి కాచవలెను. అది నల్లగా అవగానే వడపోసి చల్లార్చవలెను. దానిని పుండ్లు మీద రాయవలెను. అన్నిపుండ్లకు వాడవచ్చును.

6. మూత్ర దాహములో పావుశేరు పాలు 1 1/2 పావుశేరు నీరు కలిపి అందు 2,3 తులముల తులసి ఆకులు రసమును కలిపి త్రాగవలెను.
7. వీర్య దుర్భలతకు తులసి గింజలు 9 గురివింద గింజలు ఖాండో మొక్క పాత శీరా 1 గులివింద గింజ కలిపి ఉదయం సాయంకాలము తినవలెను.
8. రాత్రి తులసి గింజలు 4 మాశా పావుశేరు నీళ్ళలోనానబెట్టి ఉదయం వాటిని తినినచో ప్రమేహ ధాతుక్షీణత, మూత్రకృచ్ఛము తగ్గును.

స్త్రీల ప్రత్యేక రోగములు

తులసి గింజలలో జిగురు, పూయుటకు అనువగు గుణము కలదు. ఇది పురుష జననేంద్రియ రోగములందు లాభదాయకమని నిరూపించబడినది. తులసి స్త్రీవాచకము కనుక కథలలో శ్రీవిష్ణుప్రియ అనుటచే స్త్రీరోగములను నివారింపగలదు. వారి ఆరోగ్యమును కూడా మెరుగుపరచగలదు.

1. స్త్రీల ఋతుక్రమము ఆగినప్పుడు తులసి (ఆకులు, కొమ్మలు, విత్తనములు, కాడ, వేరు, పీటిగుఙ్జు) శొంఠి, వేప చక్కరసం, అజబాయన్ తాలీస్ ఆకులు వీటిముద్ద 1 తులం తీసికొని పావుశేరు నీళ్ళలో మరగించి నాల్గవ వంతు మిగిలినపుడు దింపి వడకట్టి కొంతకాలము త్రాగినచో కుదుటపడును.
2. స్త్రీలు బయటనున్నప్పుడు తులసి ఆకుల కషాయం మూడు రోజులపాటు త్రాగుచుండిన హాని కలుగని విధముగా గర్భనిరోధము కలిగించును. ఇది వారికి శుద్ధమైనది. దోషరహితమైనది. పుష్టి కరమును కలిగించును. ఇది వంధ్యలకు గూడా సంతానోత్పత్తికి గూడా ప్రయోగింపబడుచున్నది.

యా స్యాన్మృత ప్రజానారి తస్యా అంగ ప్రమార్జయేత
సాపుత్ర లభతే దీర్ఘ జీవన చాప్యరోగిణాం
వంధ్యా మార్జయే దంగ కృశైర్మం త్రేణ సాధకాః
సా అపి సమ్వత్ సరాదేవ గర్భధత్తే మనోహరం!!

భావం:- సంతాన నష్టమగుచున్నప్పుడు ఆమె అంగమును తులసితో శుద్ధి చేసిన పుట్టే పిల్లలు దీర్ఘజీవులగాను, రోగరహితులుగా నుందురు. వంధ్యాస్త్రీలకు అంగమును తులసి ఆకులు, దర్భలచేతను శుద్ధి చేయించినచో సంవత్సరములోపలే సంతానవంతులగుదురు. తులసిని విధి విధానముగాను, శ్రద్ధతోను పూజించిన శారీరక మానసిక దోషములు పోయి స్త్రీ అంగము గర్భధారణకు యోగ్యమైనదగును. దీనికి బదులుగా తులసి విత్తనముల చూర్ణము, షర్బత్ రూపమున కూడా వాడవచ్చును. మొదట తులసి కషాయములతో కొంత కాలము అంగమును శుద్ధిచేసి తర్వాత తులసి విత్తనముల ప్రయోగముచే గర్భాశయము శక్తి వంతమైనది సంతానోత్పత్తియగుట నిశ్చయమగును.

3. గర్భిణీస్త్రీల కడుపు, ఛాతి దురదగాయున్నచో వనతులసి ఆకుల లేపనముచే నయమగును.
4. తులసి గింజను, పసుపు గుండ సమపాళ్ళతో తీసికొని మెత్తగా నూరి అంగముపై చిలికినచో గర్భము జారిపోవుట మాన్పును. గర్భిణీ స్త్రీలకు పొట్ట పెరిగినపుడు పొత్తి కడుపుపై పగుళ్ళవలె ఉండును. అందుండి దురద కూడా బయలు దేరును. అందుకు తులసి ఆకులు నూరి పొత్తి కడుపుపై పూసినచో నయమగును.
5. తులసి ఆకులు రసముతో జీలకర్రను నూరి ఆవుయొక్క గుమ్మపాలతో సేవించిన ప్రదర రోగములు మాయమై స్వస్థత చెందును.
6. ప్రసవ వేదనలో నొప్పులు తీవ్రమైనపుడు 1తులం తులసి ఆకుల రసం త్రాగినచో సుఖ ప్రసవమగును. తులసి వేరును నడుము

కట్టియుంచినను సుఖ ప్రసవమగును.

పిల్లల రోగములు

చిన్న పిల్లల రోగములకు తులసి నిరపాయము, సౌమ్యమైన ఔషధములు జ్వరము, దగ్గు, పాలు కక్కుట, శ్వాస అది రోగములలో త్వరగా ఉపశమించును.

1. చిన్న పిల్లల స్ఫోటకములో తులసి కొమ్మ అజబాయిన్ అల్లం సమభాగములుగా చేసి సేవించిన తగ్గును.
2. స్ఫోటక జ్వరములో 1 తులం తులసి ఆకులు, మెంతులు 1 తులం, కూత్ అమాశా అర్ధపావుశేరు నీళ్ళలో కాచి వడగట్టి త్రాగించిన నయమగును.
3. చలి, దగ్గు వచ్చినపుడు తులసి ఆకుల రసం, ఆజాబాయిడ్ అల్లం 3 తులముల చొ॥న కల్వముల తేనె కలిపి సీసాలో నుంచవలెను. 30 నుండి 60 చుక్కల చొప్పున రోజుకు 3 పర్యాయములు సేవించిన బాగుపడును.
4. తులసి ఆకులు, తుమ్మచెక్కలు, ఆజాబాయిక్ ఒక్కొక్క తులము చొప్పున ఒక చటాకు నీళ్ళలో కాచి నాల్గవ వంతు మిగులునట్లు చేసి వడపోసి త్రాగించిన అన్ని జ్వరములు నయమగును.
5. పిల్లల కడుపు ఉబ్బరమునకు తులసి రసమును 2మాశా వరకు త్రాగించిన నయమగును.
6. పళ్ళు వచ్చు సమయమున నీళ్ళ విరేచనములగుచుండును. అప్పుడు తులసి ఆకుల చూర్ణమును దానిమ్మ పానకముతో కలిపి ఇచ్చిన బాగుండును.

ఉదరరోగములు

1. తులసి తాజా ఆకులను ఒక తులం ఉదయం సేవించిన అజీర్ణము తగ్గును.
2. తులసి యొక్క(ఆకులు, కొమ్మలు, కాడ, విత్తనములు, వేరు) లను కషాయము కాచి త్రాగుటచే నీళ్ళ విరేచనములు కట్టి జీర్ణశక్తి

వృద్ధిపొందును.

3. పై కాషాయములో జాజికాయ చూర్ణమును కలిపి త్రాగినచో నీళ్ళ విరేచనముల వలన అతినీరసమును త్వరగా పోగొట్టును.
4. తులసి, అల్లం రసం ఒక్కొక్క చెంచా త్రాగిన కడుపు నొప్పి తగ్గును.
5. తులసి 11 ఆకులు ఒక మాశా వాయువిడంగములతో నూరి ఉదయం సాయంత్రం స్వచ్ఛమైన నీటితో త్రాగిన నులిపురుగులు నశించును.
6. తులసి, సహజన ఆకులు చటాకు రసములో సైంధవ లవణము కలిపి సేవించిన ఆకలి మాంద్యము తగ్గి విరేచనము సాఫీగా అగను.
7. ఎండు తులసి ఆకులు, శొంఠి, బెల్లం కలిపి పెద్ద మాత్రలు చేసి కలిపి సేవించిన నీళ్ళ విరేచనములు తగ్గును.
8. ఎండు తులసి ఆకులు చూర్ణము 1మాశా, సబ్జాగింజలు 3 మాశాలు కలిపి పెరుగుతో సేవించిన నీళ్ళ విరేచనముల తగ్గును.

పుండ్లు, గాయము, చర్మరోగములు తులసిలో శుద్ధి చేయుగుణము కలదు. ఆధునిక పరిశోధనల వలన తులసిలో అనేక రోగకారకమైన క్రిమినాశక శక్తి గల సువాసన గుభాళించును. చరక సంహితలో విష చికిత్సకు చాలాచోట్ల తులసిలో గల జంతుఘ్న, విషహారి గుణమును సూచించిపబడెను. కందిరీగ, తేలు కుట్టినప్పుడు తులసి ఆకులు ఉపయోగము చెప్పబడెను. గాయములపై ఎండు తులసి ఆకుల పొడుమును చల్లిన, మలినములు, చేరకుండా, పుండునయమగును. తులసి ఆకుల కషాయముతో కడిగినను నయమగును. తామర, గజ్జి, రఖూయిా ముహాసా రోగములలో పైకషాయముతో కడిగిన లాభదాయకము. చర్మరోగనివారణలో తులసి యొక్కశక్తి అధికమై శీఘ్రముగా నయమగును. ఈ విధమైన గాయములు పుండ్లపైన తులసి బాగా ఉపయోగించును. తులసి యొక్క గంధమును అరగదీసి రాసినను తగ్గును. తులసి కషాయము వలన గూడా నయమగును. తర్వాత ఎండు తులసి ఆకుల చూర్ణమును చల్లిన శీఘ్రముగా

నయమగును.

1. తులసి ఆకులును నిమ్మరసముతో నూరి పట్టించినచో తామర నయమగును.
2. తులసి రసం 2 పాళ్ళు, నువ్వులనూనె 1పాలు కలిపి సన్నని సెగపైకాచి వడపోసి వాడిన దురద మొదలగు అన్ని చర్మరోగములు నయమగును.
3. కాచిన తులసిరసం కొబ్బరినూనె కలిపి పట్టించిన మంట తగ్గును.
4. తులసి ఆకులను గంగాజలముతో నూరి నిరంతరము రాసిన తెల్ల మచ్చలు నయమగును.
5. వెంట్రుకలు రాలునపుడు తులసి ఆకులను లేత రావి (విప్పల్) ఆకులు నూరి పట్టించిన వెంట్రుకలు రాలుట తగ్గును.
6. ముక్కులో పుండును తులసి ఆకులు రేగుపండును నూరి పట్టించినను వాసన చూచినను గుణమిచ్చును.
7. కడుపులో పుండు గుల్మములకు తులసి ఆకులు సోయా చిక్కుడు కాయల కషాయమును తీసి అందుసైంధవ లవణమును కలిపి త్రాగవలెను.
8. తులసి ఆకులు, పటిక చూర్ణముచేసి గాయములపై పూసిన త్వరగానయమగును.
9. జుట్టు ఊడిపోవుట, తెల్లవెంట్రుకలకు తులసి ఆకులు, ఎండు ఉసిరికతోనూరి తలకు పట్టించి ఒక మాదిరి వెచ్చని నీటిలో కడగవలెను.
10. చంకలో కురుపులకు తులసి ఆకులు, ఆవాలు, బెల్లం గుగ్గిలము సమయుగా నీళ్ళలో నూరి వేడిచేసి కట్టుకట్టినచో నయమగును.
11. 20,25 తులసి ఆకులను నూరి నీటిని కలిపి రసం తీసి అర్ధశేరు నీళ్ళనువ్వుల నూనెను కలిపి నీరు యిగురువరకు మరగించవలెను. నూనెను వడపోసి సీసాలో పోసి కొద్దికొద్దిగా ఒంటికి మర్దనా చేసినచో దురద, గజ్జి నయమగును.

పైతెలముతో పాటు ఉదయమున తులసివేరు, శొంఠి, చూర్ణము గోరువెచ్చని నీటితో త్రాగిన కుష్టువంటి భయంకరరోగములు నయమగును. తీవ్రమైన కుష్టురోగికి తులసి రసమును ఇచ్చినయముచేసినట్లు ప్రసిద్ధ వైద్యుడు చెప్పెను.

12.తులసిలో రక్తశుద్ధి చేయుగుణము కలదు. కనుక అన్నిరకముల రక్త ఫిసాద్ రోగులైన పుండ్లు, గాయములు, చర్మముపై ఎఱ్ఱ దద్దుర్లను కూడా నయము చేయును. ఒక రాగిపాత్రలో అర్ధపావు నిమ్మరసములో తులసి, నల్ల కసీదీ రసము కూడా అంతే కలుపవలెను. పాత్రను ఎండలో నుండుటచే ఎండును. బాగా ఎండి చిక్కబడగానే ముఖముపై రాయగనే ముఖముపై నల్లమచ్చలు పోయి శుభ్రముగాను అందముగాను అగును. ఇట్లు అనేక సార్లు ఒంటిపై రాయుటచే శరీరమున ఏ భాగమునైనా ఉన్న తెల్లమచ్చలు కూడా నయమగును.

13.తులసి రసము ఆకులు నిమ్మరసముతో నూరి రాసినచో తామర పూర్తిగా నయం అగును.

14. తులసి, వేపాకుల ను పెరుగుతో నూరి రాసినను తామరపోవును.

<u>మస్తిష్కము, స్నాయువుల రోగములు</u>

మస్తిష్కము, జ్ఞాననాడుల ప్రక్రియ అతికూడావలన సూక్ష్మమైనది. అందేమాత్రము చెడినను తలతిరుగును, జ్ఞాపకశక్తి తగ్గుట, మందము మూర్ఛ ఉన్మాదము, అపస్మారము మొదలగు భయంకర రోగములు కలుగును. వాటి చికిత్స కూడా కష్టతరమే, అన్ని రకములు వైద్యులు తత్కాలిక ఉపశనమునకు తీవ్ర ఔషదములను ఉపయోగించినను అది చివరకు మెదడుకు పూర్తిగా నష్టపరచిపాడు చేయును. ఇట్టి అవస్థలో తులసి అత్యంత సూక్ష్మ ప్రభావశక్తి గల దివ్యౌషధములన్నిటి మీద తగు ప్రభావము చూపును. 'తులసి కవచంలో చెప్పినట్లు తులసితో సంబంధము ఎర్పడుట వల్లను దానిని భక్తిపూర్వకముగా ప్రసాదముగా భావించి తీసికొనినచో దాని ప్రభావము మన జ్ఞానేంద్రియములపై చూపి

మేలు చేయును. మస్తిష్కము కండ్లు చెవులు, ముక్కు, నాలుక కంఠముల దోషములను పోగొట్టును.

1. ఆరోగ్యమైన మనిషి కూడా రోజు 10 తులసి ఆకులను, మిరియాలు 4,5లను నూరి వడకట్టి త్రాగు చుండినచో మెదడు శక్తి వృద్ధి పొందును. అవసరమైనచో 2,4 బాదం పప్పులను తేనెను కలిపి తినవచ్చును.
2. ఉదయ స్నానమైన వెంటనే 4,5 తులసి ఆకులను నీటితో నమలి మ్రింగినచో స్మరణశక్తి, మేధాశక్తి వృద్ధి పొందును.
3. అపస్మారకములో తులసి ఆకులు వేపాకుతో నూరి నలుగు పెట్టినచో నయమగును. నియమబద్ధముగా చాలాకాలము చేయవలెను.
4. తులసి ఆకులు సరస్వతి ఆకులు నూరి వడగట్టి ఒక గ్లాసు నిత్యము త్రాగుచూ ఉండిన మెదడు యొక్క దుర్బలత, ఉన్మాదము తగ్గును.
5. తులసి ఆకులు రసములో కొద్ది ఉప్పువేసి ముక్కులో ఒకటి రెండు చుక్కలు వేసినచో మూర్ఛ నిస్పృహ నివారించును.
6. తులసి శ్రద్ధగా, నియమముగా వాడినచో జ్ఞానేంద్రియముల శక్తి పెంపొందును.

పన్నుపోటు

1. తులసి ఆకులను మిరియపు గింజలను నూరి మాత్రలుగా చేసి పంటిపై పెట్టినచో పోటు తగ్గును.
2. తులసి పంచాంగమును (ఆకులు, కొమ్మ, కాండము, వేరు, బెరడు) లను అరతులము నూరి అర్ధశేరు నీళ్ళలో మరగబెట్టి సగము వరకు మిగులునట్లు చేసి పుక్కిలించినచో పన్నుపోటు తగ్గును.

తలనొప్పి

1. ఎండు తులసి ఆకుల చూర్ణము లేక విత్తనములను నూరి గుడ్డలోన ఉంచి వాసన చూచినచో విశ్రాంతి కలుగును.
2. తులసి ఆకులు, 35 తెల్లమిరియాలు, 1 తురిమ, 10 నగ్‌లు నీటితో నూరిరసముతీసి నిత్యము త్రాగినచో పాత తలనొప్పి తగ్గును.

3. తులసి ఆకులు మిరియపుగింజలు నూరి రసము తీసి పీల్చినచో పార్శ్వనొప్పి పోవును.
4. వనతులసి పూలు, మిరియము గింజలను కాలు కొరకుంచుపై నుంచి దానిని వాసన చూచిన తీవ్రమైన తలనొప్పి తగ్గును.
5. నల్ల తులసి వేరును గంధము తీసి నుదుటిపై రాసిన నొప్పి తగ్గును.

కీళ్ళ వాతము మోకాళ్ళ నొప్పులు

తులసి వాతదోషమును పోగొట్టు గుణముకలదు. వాత ప్రకోపముచే నాడులలో బాధతులసి కషాయము ఉపకారి తులసిరసము త్రాగుచుండినచో మోకాలు నొప్పులు తగ్గును. బెణుకు, దెబ్బలకు తులసి రసమును పూయవలెను.

1. తులసి వేరు, ఆకులు, కొమ్మ, గింజలు డంటల్ ఇదింటికి సమానముగా తీసికొని నూరి వడగట్టి 1 తులం చొ॥న అంతే తూకముగల పాత బెల్లముతో కలుపవలెను. ఉదయం సాయంత్రం మేకపాలతో సేవించిన కీళ్ళవాతము నయమగును.
2. వనతులసి యొక్క పంచాగములను నీటితో మరగపెట్టి ఆవిరి పెట్టినచో కీళ్ళ వాతము నయమగును.

వివిధరోగములు

1. నల్లమందు, కుచలా ఉమ్మత్త మొదలగు వాటి విషమును పోగొట్టుట తులసి ఆకులను ఆవునేతిలో నూరి సేవించవలెను. ఇట్లు చాలాసార్లు వాడవలెను.
2. దాహము (రోగము) నకు తులసి ఆకుల రసములో నిమ్మరసము పటిక బెల్లం చూర్ణము కలిపి షర్బత్‌గా చేసి త్రాగవలెను.
3. భోజనము గంట తర్వాత తులసి ఆకులు 4,5 నమిలిన దుర్గంధము పోవును.
4. తులసి ఆకులు హర్‌హర్, అమర్‌బేల్, ఒంటి మేంగనా వీటిని గోమూత్రముతో కాచినూరి అండముపై పట్టించిన వాపు తగ్గును.
5. కొమ్మలున్నచోట నల్లులు, దోమలు, ఈగలు మొదలగు కీటకములు

రావు.

6. ఛాతి, పొట్టపిండములలో మంటయున్నచో తులసి ఆకులు, దేవదారుచెక్క, కలిపినూరి గంధముగా చేసి రాసిన నయమగును.
7. మెడనొప్పికి తులసి ఆకులరసము తేనెతో కలిపి నాకవలెను.
8. మలబద్ధకం చెఱుకు ఎంతు తులసి ఆకులు 1 వంతు కాలానమక్ ఒక వంతు అర్ధపావు శేరు మజ్జిగతో కలిపి తినవలెను.
9. మూలశంకకు తులసి వేరు వేపగింజల మిగి సమపాళ్లగా తీసికొని నూరి పొడుము చేయవలెను. దీనిని రోజు మజ్జిగతో సేవించవలెను.
10. కడుపులో Liner పెద్దదైనపుడు తులసి వేరును నవాసారము, నానుహాగా జవాఛార్ సమముగా తీసికొని చూర్ణము చేసి మంచినీటితో సేవించవలెను.
11. వెన్నెముక(పసలీ)లో చలికి తులసి ఆకుల రసం అవంతముల పోహకర్మల్ చూర్ణము 3పాళ్లు వేడిచేసి బాధగలచోట రాయవలెను.
12. నారికురుపు సహ్రా రోగములో పోటు ఉన్నచో తులసి వేరుగంధము పూయవలెను. అప్పుడు 2,3 అంగుళముల పురుగు బయటకు వచ్చును. దానిని కట్టియుంచి మరుసటి రోజు కూడా ఇట్లే చేసిన 2,3 రోజులలో పురుగు అంతయు బయటకు వచ్చును. కొంతకాలము అట్లే పూయుచుండినచో నయమగును.
13. దేహములో పైత్యము ఎక్కువైనచో తులసి గింజలు 2 బాగములు ఆంవలాకాము రబ్బాతో కలిపి సేవించవలెను.
14. కలరాలో తులసి ఆకుల, గింజలుపొడి, వేపచెక్క, అపామార్గ గింజల చూర్ణము, గిలోయ, ఇంద్రొ వీటిని కలిపి 2,3 తులములు 3 పావుశేర్ల నీటితో మరగించి సగము మిగులునట్లు చేసి 3 తులముల చొ॥న కొంత తక్కువ సమయములోనే సేవించవలెను.

పాముకాటు చికిత్స

1. మధ్యప్రదేశ్‌లోని కొండజాతివారు తులసి ఆకులను నూరి వెన్నతో కలిపి పూయుచుందురు ఆలేపము నల్లబడినచో దానిని తీసి మరల

లేపము పూయవలెను. లేదా గుప్పెడు తులసి ఆకులను నములునట్లు చేయుదురు.

2. స్త్రీకి పాముకరవగా తులసి ఆకులరసము, అరటిబోదెరసమును కలిపి నెత్తిమీద చాతిమీద పూయవలెను. రెండు తులముల రసము త్రాగించబడినది. ఇట్లు 5 నుండి 10 నిమిషముల కొకసారి చేయుచుండవలెను. చివరు 6,7 గంటలకు స్పృహ వచ్చెను 24 గంటలకు పూర్తిగా నయమయ్యెను. (రామకృష్ణ మిషన్ వారి చికిత్స)

3. ఆయుర్వేద గ్రంథములలో

కాకండ సురసాగవాక్షో శిరషఫలే
ఉద్భంధ విషజల సృసలపోనస్యపావనీ

అర్థం: సర్పవిషమునకు తులసి కాకతింతు, ఇంద్రాయణ, పునర్నవ, మకోయ, సరిసగింజలను కలిపి నూరి ముక్కులో పిండి కొంతభాగం త్రాగించవలెను.

4. పాముకాటుకు బుబయీ తులసి గింజలను నమలవలెను. లేదా కొంతనమలి మరికొంత కుట్టినచోట రాయవలెను. ఆకులరసం 5తులములకు త్రాగించినను శీఘ్రముగా నయమగును.

తులసి ఉపాసన, మానసిక చికిత్స

మానసిక చికిత్స 2 రకములు: 1. ఆత్మ సంకేతము ఆరోగ్యమైన వ్యక్తి తన మానసిక వృత్తులను శ్రేష్టమైన వాటిగా చేసి కొనుటకు పదేపదే ఏదోఒక పనిని మనస్సులో నుంచుకొని నోటితో అనును. అట్లేకల్పన చేయును. అట్లు చేయుటచే క్రమముగా ఆవిశేషములు వృద్ధి పొందును. ఇట్టి భావనలు నిరాకార వ్యక్తిని ఆశ్రయించును. అట్టి విచార శీలురైన వారు చాలా అరుదుగా నుందురు.

2. సామాన్య ప్రజలకు దైవప్రార్థన, స్తుతి, కవచములద్వారా ఆత్మ సంకేతమును పొందగలుగుదురు. ఏలనన అది స్థూల పదార్థములపై అర్థయుక్తముగా పఠించినచో ఫలితము తప్పక లభించుట నిశ్చయము.

తులసీ కవచము

కవచమనగా పూర్తి స్తోత్రము, తులసిలో లీనమై ముందు శక్తిని దైవీశాగా భావించి అపాద మస్తకము రక్షించుటకు, అరోగ్యవంతముగాను కార్యదక్షునిగా చేయుటకు ప్రార్థించవలెను. తులసి యొక్క పరిసర వాతావరణమే అరోగ్య తత్వములతో కూడా మనోవైజ్ఞానిక ప్రముగ ప్రభవింపచేయుచుండగా దానిని దైవీ విభూతి ఏదేని ఆరోగ్యమునకు క్షామమునకు ప్రార్థించినచో అస్తుతి వలన ఆత్మ సంకేత శక్తి కలుగును. బ్రహ్మాండ పురాణమున తులసి మహాత్మ్యములో ఇట్లు చెప్పబడెను.

తులసీ శ్రీమహాదేవనమః పంకజధారిణీ
శిరోమే తులసీ పాతుబాలం పాతుయశస్వినీ
దృగేమే పద్మనయనా శ్రీ సఖీ శ్రవణోమమ
ఘనాపాతు సుగంధమే సఖంచసుముఖీమమ

కమలమును ధరించు ఓ తులసీ మాతా! నీకు భక్తిపూర్వకముగా నమస్కరించుచున్నాను. తులసీ రూపములోనే శిరస్సును రక్షింపుము. పద్మనయన నామముతో నానేత్రములను శ్రీసఖీనామమున చెవును గంధం అనే పేరున ముక్కును సముఖియను పేరున ముఖమునకు రక్షింపుము.

జిహ్వామేపాతు శుభదాకంఠ విద్యామహోమమ
స్కధౌ కల్హారిణీ పాతు హృదయం విష్ణువల్లభా
పుణ్యదా పాతుమే మధ్యంనాభిసౌభాగ్య దాయినీ
కటౌఇకుండలినీ పాతు ఊరునారదవం దితః

శుభదానానాలు కనుకాపాడుము విధ్యామయినాకంఠమును కాపాడుము. కల్హారిణి నా భుజబును, ఓ విష్ణువల్లబా నాహృదయమును, ఓపుణ్యదానామధ్యబాగమును ఓ సౌభాగ్యదాయినీ నానాభిని, ఓ కుండలినీ నానడుమునూ, ఓ నారద వందితా నాతొడలను రక్షింపుము.

జననీ జౌను నీపాతాజంఏ సకల వందితా
నారాయణప్రియాపాదే సర్వాంగసర్వరక్షిణీ
సకటే విషయే దుర్గేభయే వాదే మహాహలే

నిత్య సధ్యయే పాతు తులసీ సర్వధై సదా

ఓ జనని నాధాతువులను ఓ సకల వందితా నా జంఘములను ఓ నారాయణ ప్రియా పాదములను ఓసర్వరక్షణీ నాసర్వాంగములను రక్షింపుము. ఓదుర్గా అన్ని సంకటములనుండియు, ఓ మహాదేవా భయమునుండి శత్రువులనుండి కాపాడును. ఓ సంధ్యా రూపిణి! ఎల్లప్పుడు రక్షించుచుండుము. తులసీ దేవి మాకు శుభములనిచ్చుగాక.

ఇతీదం పరమగుహ్యాంతులస్యాకవచామృతం
మృత్యన్ మమృతార్ధయ భీతానాం భయాయచ
మోక్షాయచముముక్షూనాం ధ్యానినాధ్యానయోగకృత్
సరేయ విశ్వకాయానాం విద్యాయై వేదవాది కాం

ఈ తులసీకవచం చాలా గుహ్యమైనది. మరణాసన్నమైనవాడు మృత్యువునుండి భయముతోనున్నవాడు భయమునుండి రక్షింపమబడును. మోక్షార్ధులకు ముక్తి గూడా కలుగును. యోగాభిలాషులకు ధ్యానము నందు దృఢతకలుగును. సంసారులకు కోరిన కోరిక నెరవేరును. జ్ఞానులకు జ్ఞానము లభించును.

ద్రవిణం దరిద్రాణాం పాపీనా పాపశాంతయే
అన్నాయ క్షుధితానాంచ స్వర్గమిచ్ఛతాం
భక్తార్థ విష్ణు భక్తానాం విష్ణో సర్వాంతరాత్మనే
జాప్యతిపర్గ సిద్ద్యార్థ గృహస్థీన విశేషతః

దీనదరిద్రులకు సంపత్తి, దుష్కర్మలకు పాపర్మలనుండి విముక్తి అనార్తులకు అన్నియు, స్వర్గాభిలాషులకు స్వర్గము, భక్త తత్పరులకు సర్వాంతర్యామియైన విష్ణుభక్తి, గృహస్థులకు త్రివర్గప్రాప్తి కలుగును. ఈకవచము స్తోత్రరూపమునన్నుప్పటికీ దీనిని శ్రద్ధతోను, తన్మయత్వకముగా చదివి ఇందు తెలిపిన శారీరక మానసిక ఉన్నతులను ప్రయత్నపూర్వకముగా మనస్సునందు నిలిపినచో వాటి ప్రభావము మన శారీరక మానసిక ప్రవృత్తులపైబడి మేలును కలుగచేయును.

దాని వలన సాంసారిక విషయములందు జీవన నిర్వహణమునందు మంచి ప్రభావము కలుగును. ఇందలి అర్థమును గ్రహించుచు పఠించిన ఎక్కువ ఫలితము కలుగును.

తులసీ ప్రదక్షిణా స్తోత్రం

శ్లో॥ యన్మూలే సర్వతీర్థానీ । యన్మధ్యే సర్వదేవతాః ।
యదగ్రే సర్వవేదాశ్చ । తులసీం త్వాం నమామ్యహమ్ ॥

తాత్పర్యము : మూలము సర్వతీర్థములు, మధ్యన సర్వవేదములు గల తులసి చెట్టుకు మ్రొక్కుచున్నాను।

నిత్య జీవితంలో మనందరికీ ఉపయోగపడే ఈ 'తులసి' పుస్తకములు ఇంకా 'గాయత్రీ' పుస్తకములు 'భక్తుల' విరాళాలతో ముద్రించి ఉచితముగా పంచిపెడుతున్నాము. 1000 పుస్తకాలకి దాదాపు 2500-00 రూ॥లు అవుతుంది. మీ శక్తిని బట్టి విరాళాలు పంపి "దేవీదేవతల పరమ గురుదేవులు" దివ్యాశీస్సులు పొందండి. 250 రూ॥ గాని ఇంకా ఎక్కువ విరాళం ఇచ్చిన వారి పేర్లు పుస్తకంలో వేయబడును మీరు పంచిపెట్టుటకు కొన్ని పుస్తకాలు పంపిస్తాము.

తులసీ-ఆనవాయితి

కొన్ని గృహాలలో ముందుతరాలవారికి "తులసి" ఉపయోగం తెలియకో శ్రద్ధలేకో తులసి మొక్కలు వేయకపోతే మా పెద్దలు పెంచలేదు. మాకు ఆనవాయితీలేదు. అంటుంటారు. చాలామంది ఆరోగ్యాన్ని పిల్లల చదువును పాడుచేసే టి.వి.లు విషయంలో ఈ ఆనవాయితీ పాటిస్తే మంచిది. అంతేకాని పరమ పావనమైన తులసి విషయంలో ఆనవాయితీ గురించి ఎవరు భయపడనవసరం లేదు.

'తులసి' ప్రాణవాయువు 24 గం.లు వదులుటవలన ఆ వాయువు పీల్చుట వలన "యజ్ఞము" చేయు ఫలితము వచ్చుచున్నది. కావున ప్రతీ ఇంట్లో కనీసం 10 మొక్కలయినా పెంచి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యాన్ని రక్షించుకొని తులసి తీర్థం సేవించండి. గృహంలో ఎక్కువ ఖాళీ ఉన్నవారు. అశోక, రావి, వుసిరి, మారేడు వంటి చెట్లు పెంచవలెను.